# యాదవుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్

- ఆర్థిక పురోభివృద్ధికే గొర్రెల యూనిట్ల పంపిణీ
- రేవంత్ రెడ్డి ఓటుకు నోటు కేసులో దొరికిన దొంగ
- రైతుబంధు వద్దంటున్న ఉత్తమ్ కుమార్‌రెడ్డి మూర్ఖుడు
- గొంగిడి సునీతను గెలిపిస్తేనే మరింత అభివృద్ధి
- గుండాల యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో రాజ్యసభ సభ్యుడు బడుగుల లింగయ్య యాదవ్
- రాజకీయాల్లో చిన్న మరక కూడా లేని వాళ్లం.. దమ్ముంటే రేవంత్ చర్చకు రావాలి
- బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి


యాదవుల ఆత్మీయ సమ్మేళనంలో మాట్లాడుతున్న ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి, వేదికపై ఎంపీ బడుగుల లింగయ్యయాదవ్

గుండాల, నవంబర్ 25 : యాదవుల ఆత్మబంధువు సీఎం కేసీఆర్ అని ఎంపీ బడుగుల లింగయ్య యాదవ్ అన్నారు. శనివారం గుండాల మండల కేంద్రంలోని వాసవీ గార్డెన్స్‌లో గుండాల, ఆత్మకూరు(ఎం), ఆలేరు, మోటకొండూర్ మండలాల యాదవుల ఆత్మీయ సమ్మేళనానికి ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డితో కలిసి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ తెలంగాణ రాక ముందు యాదవులను ఎవ్వరూ పట్టించుకున్న పాపాన పోలేదని, రాష్ట్రం వచ్చాక సీఎం కేసీఆర్ తగిన ప్రాధాన్యం కల్పించారని గుర్తు చేశారు. భారతదేశంలో ఎక్కడా లేని విధంగా రూ.12 వేల కోట్లతో 7.50 లక్షల యాదవుల కుటుంబాలకు గొర్రెల యూనిట్లను పంపిణీ చేశారన్నారు. యాదవులకు రాజకీయాల్లో గొప్ప అవకాశాలు కల్పించారని తెలిపారు. తన లాంటి గొర్రెల కాపరుల కుటుంబానికి చెందిన వ్యక్తిని రాజ్యసభకు పంపిన మహనీయుడు సీఎం కేసీఆర్ అని కొనియాడారు. యాదవుల ఖ్యాతిని దేశవ్యాప్తంగా చాటేలా కోకాపేటలో యాదవ కుల సంఘ భవనం నిర్మించారన్నారు. యాదవులను కడుపులో పెట్టుకుని చూసుకుంటున్న కేసీఆర్‌కు మనమంతా అండగా నిలువాలని కోరారు. డిసెంబర్ 3 తరువాత ఆడపడుచులకు నెలకు రూ.3 వేలు, సన్నబియ్యం, రూ.400కే గ్యాస్ సిలిండర్ ఇవ్వనున్నట్లు తెలిపారు. సీఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుంటే కాంగ్రెస్ నాయకులు అడ్డగోలుగా మాట్లాడుతున్నారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఓ దొంగ అని.. ఓటుకు నోటు కేసులో దొరికి చిప్పకూడు తిన్న వ్యక్తి అని విమర్శించారు. కాంగ్రెస్ పార్టీకి గతిలేక రేవంత్‌రెడ్డిని అధ్యక్షుడిగా చేసుకుందన్నారు. కాంగ్రెస్ వస్తే 3 గంటల కరెంటు ఇస్తానని చెప్తున్న రేవంత్‌రెడ్డికి బుద్ధి చెప్పాలని సూచించారు. మాజీ పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్ కుమార్‌రెడ్డి మూర్ఖుడని, అందుకు రైతు బంధు వద్దంటున్నాడని విమర్శించారు. రైతు బంధు వద్దంటున్న కాంగ్రెస్ కావాలా.. రైతు బంధు రూ.16 వేలకు పెంచుతామంటున్న సీఎం కేసీఆర్ కావాలో ప్రజలు ఆలోచన చేయాలని కోరారు. కోమటిరెడ్డి బ్రదర్స్ దొంగ బ్రదర్స్ అని, రూ.18వేల కోట్ల కాంట్రాక్టుకు అమ్ముడుపోయిన బీజేపీలోకి వెళ్లిన రాజగోపాల్‌రెడ్డి మళ్లీ కాంగ్రెస్‌లో రావడం సిగ్గుచేటన్నారు. ఈ దొంగల మధ్య ఉండలేకనే పాల్వాయి స్రవంతి బీఆర్‌ఎస్‌లో చేరారని గుర్తు చేశారు. కాంగ్రెస్ పని అయిపోయిందని, సోనియాగాంధీ, రాహుల్‌గాంధీ, ప్రియాంక గాంధీ, రేవంత్‌రెడ్డి చచ్చిపోయిన పార్టీని లేపుతున్నారని చెప్పారు. గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి కోట్లాది రూపాయలు వెచ్చించి ఆలేరును అభివృద్ధి చేశారని, గుండాలకు దేవాదుల ద్వారా సాగు జలాలు అందించారని గుర్తు చేశారు. గొంగిడి సునీతను భారీ మెజార్టీతో గెలిపించి అసెంబ్లీకి పంపించాలని కోరారు. కార్యక్రమంలో ఓయూ జేఏసీ నాయకులు తొట్ల స్వామి యాదవ్, యాదవ సంఘం నాయకులు సంగి వేణుగోపాల్‌యాదవ్, బాషబోయిన ఉప్పలయ్య యాదవ్, పురుగుల మల్లేశ్‌యాదవ్, పురుగుల యాదలక్ష్మి, గంగుల శ్రీనివాస్ యాదవ్, యాదగిరి యాదవ్, నర్సింగ్‌యాదవ్, సిరమైన వెంకటేశ్‌యాదవ్, భిక్షమయ్య యాదవ్, ర్యాకల రమేశ్‌యాదవ్, సతీశ్‌యాదవ్, శ్రీనివాస్ యాదవ్, శ్రీశైలంయాదవ్, యాదవ్, భిక్షమయ్యయాదవ్, బాలకృష్ణయాదవ్, బాలకొమురయ్యయాదవ్, అనిల్‌యాదవ్ పాల్గొన్నారు.

## మరోసారి అవకాశం ఇస్తే మరింత అభివృద్ధి

- ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి

యాదవులను ఆర్థికంగా బలపరిచేందుకు సీఎం కేసీఆర్ గొర్రెల యూనిట్ల పంపిణీ చేశారని ప్రభుత్వ విప్, బీఆర్‌ఎస్ ఆలేరు అభ్యర్థి గొంగిడి సునీతామహేందర్‌రెడ్డి అన్నారు. ఒకప్పుడు తెలంగాణ ఎట్ల ఉండే నేడు ఎట్లయిందో ప్రజలు ఆలోచించాలన్నారు. 2014లో ఆలేరు నియోజకవర్గంలో 27 వేల ఎకరాల సాగు విస్తీర్ణం ఉంటే.. నేడు కేసీఆర్ 2లక్షల 16 వేల ఎకరాలకు పెరిగిందని తెలిపారు. ధాన్యం సాగులో దేశంలోనే తెలంగాణ అగ్రగామిగా ఉందన్నారు. గుండాల మండలాన్ని జనగామ జిల్లా నుంచి యాదాద్రిభువనగిరిలో కలిపామని, గుండాలకు దేవాదుల కాల్వల ద్వార కాళేశ్వర సాగు జలాలు అందించినట్లు తెలిపారు. కాంగ్రెస్ జాప్యం చేయడం వల్లే రాష్ట్రం ఆలస్యం అయిందని, లేకుంటే తెలంగాణ బిడ్డల ఆత్మబలిదానం కాకుండా ఉండేదన్నారు. ఇందిరమ్మ రాజ్యంలో ప్రజలు బాగుపడిందని లేదని చెప్పారు. రేవంత్‌రెడ్డి ఆలేరు సభలో తనపై ఆరోపణలు చేశారని.. దమ్ముంటే యాదాద్రి ఆలయంలో తడిబట్టలతో ప్రమాణం చేసి ఆరోపణలను నిరూపించాలని సవాల్ విసిరారు. రాజకీయాల్లో తమపై ఎలాంటి మరక లేదని, ఆడబిడ్డనైన తన ఉసురు పోసుకుంటే మంచిది కాదన్నారు. చంద్రశేఖరుడు శాంతంగా ఉన్నాడని నోటికొచ్చినట్లు మాట్లాడుతున్నారని.. ఉగ్రరూపం దాల్చితే భస్మమవుతారని హెచ్చరించారు. గుండాల ప్రజలు చైతన్యవంతులని.. కారు గుర్తుకు ఓటేసి తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తానన్నారు.


ఆత్మీయ సమ్మేళనానికి భారీగా హాజరైన యాదవులు


ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి సమక్షంలో బీఆర్‌ఎస్‌లో చేరుతున్న బస్వాపురం గ్రామానికి చెందిన వివిధ పార్టీల నాయకులు

# అభివృద్ధిని కాంక్షిస్తూ బీఆర్‌ఎస్‌లో చేరిక

- ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి

భువనగిరి అర్బన్, నవంబర్ 25 : రాష్ట్ర ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని వివిధ పార్టీల నుంచి బీఆర్‌ఎస్‌లో చేరుతున్నారని బీఆర్‌ఎస్ భువనగిరి అభ్యర్థి, ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి అన్నారు. శనివారం పట్టణంలోని బీఆర్‌ఎస్ కార్యాలయంలో మండలంలోని బస్వాపురం గ్రామానికి చెందిన బీజేపీ వార్డు సభ్యుడు ఉడుత గణేశ్‌తో పాటు నాయకులు బీఆర్‌ఎస్ జిల్లా నాయకుడు ఎడ్ల వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో బీఆర్‌ఎస్ చేరారు. ఈ సందర్భంగా పైళ్ల శేఖర్ రెడ్డి వారికి గులాబీ కండువాలు పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బీఆర్‌ఎస్‌తోనే అభివృద్ధి సాధ్యమని ప్రజలకు విశ్వసిస్తున్నారని, గ్రామాల్లో సీఎం కేసీఆర్‌కు బ్రహ్మరథం పడుతున్నారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్‌ను మూడోసారి దీవించడానికి సిద్ధంగా ఉన్నారని ధీమా వ్యక్తం చేశారు. ఎడ్ల వెంకట్ రెడ్డి మాట్లాడుతూ యువత ఎమ్మెల్యే పైళ్ల శేఖర్‌రెడ్డి వెంటే ఉన్నారన్నారు. 15వేల మందికి సొంత నిధులతో డ్రైవింగ్ లైసెన్సులు ఇప్పించారని గుర్తు చేశారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ నాయకులు సమ్మి, కరుణాకర్ ఉన్నారు.




## 26 నుంచి ఉద్యోగులకు ఓటింగ్‌కు అవకాశం

భువనగిరి కలెక్టరేట్, నవంబర్ 25 : ఎన్నికల విధుల్లో ఉన్న ఉద్యోగులకు ఈ నెల 26, 27, 28 తేదీల్లో పోస్టల్ బ్యాలెట్ ద్వారా ఓటు వేయడానికి అవకాశం కల్పించడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ హనుమంతు కే జెండగే శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఇతర జిల్లాలలో ఓటు ఉన్న వారికి ఫామ్12ను పంపించడం జరిగిందని, బ్యాలెట్ పేపర్ రాగానే సమాచారం అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. విద్యాజ్యోతి ఉన్నత పాఠశాల, వెన్నెల ఇంజినీరింగ్ కాలేజీలలో గల పెసిలిటేషన్ సెంటర్లలో ఓటు వినియోగించుకోవాలని కోరారు.

## వైభవంగా మత్స్యగిరి లక్ష్మీనరసింహుడి కల్యాణం

వలిగొండ, నవంబర్ 25 : మండలంలోని వెంకటాపురం పరిధిలో గల మత్స్యగిరి లక్ష్మీ నరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం స్వామివారి కల్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. వేలాది మంది భక్తుల కల్యాణ తంతును తిలకించారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ మహేంద్రకుమార్, ఆలయ ఈఓ మోహన్‌బాబు స్వామి వారికి పట్టు వస్త్రాలు, ముత్యాల తలంబ్రాలు సమర్పించారు. కల్యాణం అనంతరం భక్తులకు అన్నదానం చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ నూతి రమేశ్‌రాజ్, మాజీ ఎంపీ రాపోలు ఆనందభాస్కర్, అర్చకులు, ఆలయ సిబ్బంది పాల్గొన్నారు.


స్వామివారి కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

## జోరుగా బీఆర్‌ఎస్ ప్రచారం

బీఆర్‌ఎస్ ఆలేరు ఎమ్మెల్యే అభ్యర్థి, ప్రభుత్వ విప్ గొంగిడి సునీతామహేందర్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలని కోరుతూ శనివారం బీఆర్‌ఎస్ శ్రేణులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓట్లు అభ్యర్థించారు.


ఆలేరు రూరల్ : గుండ్లగూడెంలో ప్రచారం నిర్వహిస్తున్న సర్పంచ్ మహేందర్‌రెడ్డి


రాజాపేట : జాలలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు


ఆత్మకూరు(ఎం)లో రైతులను ఓట్లు అభ్యర్థిస్తున్న ఎంపీటీసీ కవిత


తుర్కపల్లి : వాసాలమర్రిలో ప్రచారంలో పాల్గొన్న సర్పంచ్ ఆంజనేయులు


తుర్కపల్లి : మోతీరాంతండాలో ప్రచారంలో పాల్గొన్న బంజార సంఘం రాష్ట్ర నాయకుడు భాస్కర్‌నాయక్


మోటకొండూర్‌లో ఓటు అభ్యర్థిస్తున్న బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు యాదయ్య